ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 16.06.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్ము కాశ్మీర్ లో శాంతి భద్రతల పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.
2. ప్రజల నుంచి డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో మరో రెండు నెలల్లో వందే భారత్ స్లీపర్ క్లాస్ రైలు ట్రయల్ రన్ ను ప్రారంభించనున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
3. వేడి గాలుల కారణంగా ఈరోజు దేశంలో పాలు ప్రాంతాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.
4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులో భావాన్ని ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' 111 వ సంచిక ఈ నెల 30వ తేదీన ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది.

--------

**SHAH - J&K MEETING**

జమ్మూ కాశ్మీర్‌లో శాంతిభద్రతల పరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన న్యూఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశం జరుగుతోంది. జమ్మూ కాశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో భద్రతా పరిస్థితిని షా సమీక్షిస్తున్నారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా లు పాల్గొంటున్నారు. ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే , చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (డిసిగ్నేట్) జనరల్ ఉపేంద్ర ద్వివేది,

CAPFల డైరెక్టర్ జనరల్, J&K చీఫ్ సెక్రటరీ , DGP , ఇతర సీనియర్ అధికారులు సహా సీనియర్ ఆర్మీ అధికారులు కూడా సమావేశంలో ఉన్నారు.

- ఎన్ ఎస్ డి

**J&K- LT GOVERNOR CHAIRS MEETING**

ఉగ్రవాద కార్యకలాపాలను నిరోధించడానికి  భద్రతా సంస్థలు మరింత సమన్వయంతో పని చేయాలని జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలకు  సహకరించే వారిపై చర్యలు తీసుకోవాలని సివిల్, పోలీసు అధికారులను ఆదేశించారు.  శ్రీనగర్‌లో భద్రతా పరిస్థితులపై నిన్న జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించిన లెఫ్టినెంట్ గవర్నర్ , జిల్లాల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడానికి తీసుకున్న చర్యలపై  నివేదికను సమర్పించాల్సిందిగా  DCలు , SSPలను ఆదేశించారు. శ్రీ అమర్‌నాథ్ జీ యాత్ర, యోగా దివస్, ఈద్-ఉల్-అధా వేడుకల సందర్భంగా తీసుకోవలసిన ఏర్పాట్ల గురించి చర్చించారు. శ్రీ అమర్‌నాథ్ జీ యాత్రకు సంబంధించి చేపట్టవలసిన  భద్రత , ట్రాఫిక్ నిర్వహణ, రోడ్ల అభివృద్ధితో సహా యాత్రకు సంబంధించిన ముఖ్యమైన విషయాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతి, ప్రజా సేవల పంపిణీ , సమగ్ర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమం (HADP) అమలు , ఇతర ప్రభుత్వ పథకాల అమలు గురించి లెఫ్టినెంట్ గవర్నర్ సమీక్షించారు.

ఎన్ ఎస్ డి

**PM-YOGA VIDEO**

జూన్ 21న జరిగే 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ సామాజిక మాధ్యమంలో పాదహస్తాసన భంగిమను పోస్టు చేశారు. ఈ ఆసనం వల్ల పలు లాభాలున్నాయని, ప్రజలు దీన్ని అభ్యసించాలని ప్రధానమంత్రి కోరారు. ఈ ఆసనం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఆ పోస్టులో పేర్కొన్నారు.

## LONDON-YOGA

కాగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇంగ్లాండ్ లోని లండన్ లో గల ట్రఫాల్గర్ స్క్వేర్ వద్ద భారత హైకమిషన్ కార్యాలయం నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఔత్సాహికులు పాల్గొని యోగాభ్యాసం చేశారు. 2014లో ఐక్యరాజ్యసమితి యోగా దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించుకున్న తర్వాత ప్రపంచవ్యాప్తంగా యోగా ఉత్సవాలను జరుపుకుంటున్నారు.

- ఎస్ ఎస్ డి

## RAILWAY - VANDE BHARAT

వందే భారత్ స్లీపర్ రైలును నడపాలని ప్రజల నుంచి డిమాండ్లు వస్తున్ననేపథ్యంలో మరో రెండు నెలల్లో వందే భారత్ స్లీపర్ క్లాస్ రైలు ట్రయల్ రన్ ప్రారంభం కానుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో తెలిపారు. ప్రస్తుతం, వందే భారత్ ఎక్స్ ప్రెస్ లో కేవలం చైర్ కార్ మాత్రమే అందుబాటులో ఉంది. మొదటి స్వదేశీ సెమీ హైస్పీడ్ పరిజ్ఞానంతో వందే భారత్ రైలును తయారుచేశారు. రానున్న ఐదేళ్లలో రైలు మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాలను అందించడంపై ప్రభుత్వం మరింత దృష్టి సారిస్తుందని మంత్రి తెలిపారు. గత పదేళ్లలో 35 వేల కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ లు నిర్మించామని చెప్పారు. తక్కువ ఆదాయ వర్గాలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి తెలియచేశారు. అమృత్ భారత్ రైళ్ల ఉత్పత్తిని పెంచేందుకు ప్రయత్నం కొనసాగుతోందని చెప్పారు. వేసవి కాలంలో ప్రయాణీకుల రద్దీని తగ్గించడానికి, సుమారు 20 వేల ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు చెప్పారు. వీటిద్వారా సుమారు నాలుగు కోట్ల మంది ప్రయాణాలు చేశారని మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియచేశారు.

- ఎస్ ఎస్ డి

## AGRI- SHIVRAJ

పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ప్రధానమంత్రి నరేంద్రమోదీ - మంగళవారం నాడు వారణాసి నుంచి 9 కోట్ల 3 లక్షల మంది రైతుల ఖాతాలకు దాదాపు 20 వేల కోట్ల

రూపాయలను బదిలీ చేస్తారని - కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ చౌహాన్.. గత పదేళ్లలో ఇప్పటివరకు 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి 3 లక్షల కోట్ల రూపాయలు బదిలీ చేశామని చెప్పారు. మంగళవారం జరిగే కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా తాను అందరు ముఖ్యమంత్రులకు లేఖలు రాసినట్లు చౌహాన్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రైతుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి ముఖ్యమైన అంశంపై మంత్రిత్వ శాఖ అధికారులతో చర్చించి, పని చేస్తున్నట్లు ఆయన వివరించారు. కొత్త ప్రభుత్వం వంద రోజుల ప్రణాళిక కింద తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన పని ప్రణాళికను కూడా తాను సమీక్షించానని చౌహాన్ తెలిపారు.

- NSD

**Mumbai International Film Festival**

ముంబై ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 18వ సంచికను సమాచార, ప్రసారశాఖ సహాయమంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ నిన్న ప్రారంభించారు. డాక్యుమెంటరీ, షార్ట్ ఫిక్షన్, యానిమేషన్ చిత్రాల విభాగం ప్రదర్శనలు జరుగుతాయి. మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ - ఉపాధి కల్పనలో, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, కామిక్స్ రంగం ప్రాముఖ్యం పెరుగుతోందని, ఈ నేపథ్యంలో ముంబై AVGC సెక్టార్‌లో త్వరలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ మురుగన్ అన్నారు.

- ఎన్ ఎస్ డి

**REV. IMD**

వేడి గాలుల కారణంగా ఈరోజు వాయువ్య, మధ్య, తూర్పు భారతదేశంలో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్, రెడ్ హెచ్చరికలను  జారీ చేసింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో వచ్చే 2 రోజులపాటు వేడి గాలుల పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్‌లలో ఈ నెల 18వ తేదీ వరకు ఇలాంటి పరిస్థితులు నెలకొంటాయి. దేశంలోని

మిగిలిన ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రతలలో గణనీయమైన మార్పులు ఉండవు. ఇదిలా ఉండగా, రాబోయే 6 రోజుల్లో ఈశాన్య భారతం, పశ్చిమ బెంగాల్‌లలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే 4 రోజుల్లో గోవా, మహారాష్ట్రలలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. దక్షిణ భారతదేశంలో ఈ వాతావరణ పరిస్థితులు రాబోయే 5 రోజుల్లో కర్ణాటక, కేరళ, లక్షద్వీప్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్- నికోబార్ దీవులలో కొనసాగుతాయి.

## T-20 WORLD CUP

ఐసీసీ పురుషుల టి-20 క్రికెట్ పోటీల్లో గత రాత్రి అర్జెంటినా, నార్త్ సౌండ్ లోని సర్ వివియన్ రిచర్డ్స్ స్టేడియంలో జరిగిన మ్యాచ్లో ఇంగ్లాండ్ - నమీబియా పై 41 పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. డక్వర్త్ లెవీస్ స్టెర్న్ మెథడ్ లో జరిగిన ఈ ఆటలో టాస్ గెలిచిన నమీబియా ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 10 ఓవర్లలో 122 పరుగులు చేసింది. వర్షం కారణంగా విజయ లక్ష్యాన్ని 127 పరుగులకు సవరించారు. తర్వాత బరిలో దిగిన నమీబియా 10 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 84 పరుగులు మాత్రమే చేసింది. ఇంగ్లాండ్ జట్టులో హెన్రీ బ్రుకు 47 పరుగులు, జానీ బేర్ స్టో 31 పరుగులు చేశారు. నమీబియా బౌలర్లు రూబెన్ ట్రంపెల్ మన్ రెండు వికెట్లు తీసుకున్నారు. డేవిడ్ వీ సే, బెర్నార్డ్ స్కాచ్ లు చెరొక వికెట్ తీసుకున్నారు. ఈ రోజు రాత్రి ఫ్లోరిడా లౌధర్ హిల్ లోని సెంట్రల్ బ్రోవార్డ్ రీజనల్ పార్క్ స్టేడియం టర్ఫ్ గ్రౌండ్ లో జరిగే మ్యాచ్ లో పాకిస్థాన్ – ఐర్లండ్ తో తలపడుతుంది.

## GOVT - THREE NEW LAWS

నేర న్యాయ వ్యవస్థ పాలనలో భారత్ ప్రగతిపథం శీర్షికన కేంద్ర ప్రభుత్వం ఈరోజు  కోల్ కతాలో

ఒక సదస్సును నిర్వహిస్తున్నట్టు కేంద్ర న్యాయ, చట్ట మంత్రిత్వశాఖ తెలిపింది. వచ్చేనెల 1 వ తేదీ నుంచి అమలులోకి రానున్న భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక సురక్షా సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్ లకు సంబంధించి ఈ సదస్సు జరుగుతుంది. ఈ సందర్భంగా సందేహాల నివృత్తి చేస్తారు. గత సంవత్సరం డిసెంబర్ లో ఈ చట్టాలకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసిన సంగతి తెలిసిందే. కాగా, వచ్చే నెల 1వ తేది నుంచి ఈ చట్టాలు అమలులోకి వస్తాయి. ఈ చట్టాల గురించి ప్రజలలో అవగాహన పెంచేందుకు న్యూ ఢిల్లీ, గౌహతి లలో న్యాయశాఖ - రెండు భారీ సభలు నిర్వహించిందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

- NSD

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులో భావాన్ని ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' 111 వ సంచిక  ఈ నెల 30వ తేదీన ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది. 3వ సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్రమోదీ తొలి మన్ కీ బాత్ కార్యక్రమం ఇది. ప్రజలు తమ ఆలోచనలు, సలహాలను ఉచిత టోల్ ఫ్రీ నంబర్ 1800117800 కు ఫోన్ చేసి తెలుపవచ్చు. దీంతోపాటు నరేంద్రమోదీ యాప్ 'మై గవ్ ఓపెన్ ఫోరం' ద్వారా కూడా ప్రజలు తమ ఆలోచనలు పంచుకోవచ్చు. ఈ నెల 28వ తేదీ లోగా తమ సలహాలు, సూచనలను పంపవచ్చు. 'మన్ కీ బాత్' కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ అన్ని కేంద్రాల ద్వారా, న్యూస్ ఆన్ ఎయిర్ వెబ్ సైట్ , ఏఐఆర్ న్యూస్ వెబ్ సైట్, ఏఐఆర్ యూ ట్యూబ్ ఛానెళ్ళు, డీడీ న్యూస్, పిఎంఒ, ఇన్ ఫర్మేషన్ బ్రాడ్ కాస్టింగ్ మినిస్ట్రీల ద్వారా ఈ కార్యక్రమం అందుబాటులో ఉంటుంది. హిందీ ప్రసంగం అనంతరం ప్రాంతీయ భాషల్లో అనువాద ప్రసంగాలు కూడా ప్రసారమవుతాయి.

- ఎస్ ఎస్ డి

The 18th edition of Mumbai International Film Festival (MIFF-2024) for Documentary, Short Fiction, and Animation films was inaugurated yesterday by the Minister of State for Information and Broadcasting Dr. L. Murugan.

Delivering his inaugural address, Dr. Murugan, said that considering the growing potential of AVG sector in creating employment and generating growth, the government will soon create a Centre for Excellence in AVGC sector in Mumbai.

**SHAH - J&K MEETING**

Union Home Minister Amit Shah is chairing a High Level meeting in New Delhi to review security situation in Jammu and Kashmir. During the meeting, Mr Shah will take stock of the security situation in the wake of the recent terror attacks in Jammu and Kashmir. National Security Advisor Ajit Doval, Lieutenant Governor of Jammu and Kashmir Manoj Sinha, Union Home Secretary Ajay Bhalla are attending the meeting. Director of Intelligence Bureau, Senior Army Officers including Chief of Army Staff General Manoj Pandey and Chief of Army Staff (Designate) General Upendra Dwivedi, Director General of CAPFs, Chief Secretary and DGP of J&K and other senior officers are also present in the meeting.

**RAILWAY - VANDE BHARAT**

The trial run of Vande Bharat Sleeper Class train will start in the next two months. Currently, the Railways is running Vande Bharat Express, which has only chair cars. Railway Minister Ashwini Vaishnaw said in New Delhi there were demands from the people to run the vande Bharat sleeper train. Vande Bharat train is the first indigenous Semi High Speed train. The Minister said in the next five years, the government will further focus on rail infrastructure development and providing comfortable journey to the passengers. He said, in the last ten years, 35 thousand kilometers of rail tracks have been built. The Minister highlighted that the government is focussing on providing comfortable journey to low income groups. He also said, the work is in progress to increase the production of Amrit Bharat trains.

Mr Vaishnaw said, to clear extra rush of passengers during the summer season, Indian Railways has operated around 20 thousand special trains in which around four crore passengers travelled.

**J&K- LT GOVERNOR CHAIRS MEETING**

In Jammu and Kashmir, the Lieutenant Governor Manoj Sinha directed the Civil and Police administration to work in close coordination with the security agencies to neutralise the terror ecosystem. He directed that those aiding and abetting terrorists and their ecosystem should not be spared. The Lieutenant Governor said this while chairing a high-level meeting on the security situation in Srinagar yesterday.

During the meeting, the Lt Governor sought the action taken report from the DCs and SSPs to curb the menace of drug abuse in their respective districts.

The meeting also discussed the preparations made by the districts and police administration ahead of the Shri Amarnath Ji Yatra, Yoga Diwas and Eid-ul-Adha celebrations.

The meeting discussed important matters related to Yatra including security and traffic management, upgradation of roads; earmarking of areas for tents, langar services; RFID Cards and 100% implementation of pre-paid services of ponies and pithoos. The Lt Governor also reviewed the progress of various development projects, delivery of public services and implementation of Holistic Agriculture Development Programme (HADP) and other government-run schemes and programmes.

Mr Sinha also congratulated the DCs and SSPs for the successful and peaceful conduct of Parliamentary Elections and Mata Kheer Bhawani Mela.

**LONDON-YOGA**

As the International Yoga Day, June 21st is nearing, the High Commission of India in

the United Kingdom organised a yoga event at Trafalgar Square in London. The event witnessed a significant participation of more than 700 enthusiastic people. Since 2015, the International Day of Yoga is celebrated across the world annually on June 21, following its adoption by the United Nations in 2014.

**T-20 WORLD CUP**

In the ICC Men's T20 World Cup Cricket, England defeated Namibia by 41 runs via Duckworth-Lewis-Stern (DLS) method at Sir Vivian Richards Stadium, North Sound, Antigua last night. Chasing the target of 127 runs, Namibia made 84 for three in 10 overs. Earlier, Namibia won the toss and put England into bat. Batting first England made 122 runs in stipulated 10 overs, however due to rain, the target was revised to 127 runs.

For England, Harry Brook with unbeaten 47 was the top scorer while Jonny Bairstow made 31 runs. For Namibia, Ruben Trumpelmann scalped two wickets while David Wiese annd Bernard Scholtz took a wicket each.

Today, Australia will take on Scotland at Daren Sammy National Cricket Stadium, Gros Islet, St Lucia at 6 AM IST and Pakistan to clash with Ireland at Central Broward Regional Park Stadium Turf Ground, Lauderhill, Florida at 8 PM IST.

-

CB/**NET/0345**

**PM-YOGA VIDEO**

In the run-up to the 10th edition of the International Yoga Day on 21st June, Prime Minister Narendra Modi today shared a video clip of Padahastasana or the hands to feet posture on social media. Sharing the video, the Prime Minister urged people to practice the posture for its several benefits. The clip described the health benefits as well as the steps of perform the standing posture in both English and Hindi.

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashwani on the 30th of this month. It will be the 111th episode of the monthly radio programme and the first to be aired after Mr Modi’s re-election as the Prime Minister for the third consecutive term. People can submit their ideas and suggestions for the upcoming programme through the toll free number 1800-11-7800. People can also share their input online via the Narendra Modi App or the MyGov Open Forum. All suggestion for the upcoming episode will be accepted till the 28th of this month. The Mann Ki Baat programme will be broadcast on the entire network of Akashwani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. Akashwani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

- **<><>ADARSH/1034**